# తెలుగు

## పేపరు—II

## (సాహిత్యం)

| నిర్ణీత సమయం : మూడు గంటలు | గరిష్ఠ మార్కులు : 250 |
|---|---|

### ప్రశ్నపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయచేసి కింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి.

ఇక్కడ ఎనిమిది ప్రశ్నలను రెండు భాగాలుగా విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద ఐదు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ మూడింటికైనా ప్రతి భాగం నుండి కనీసం ఒక ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా తెలుగులోనే రాయాలి.

ప్రశ్నలలో సూచించబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడా పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచిపెట్టిన ఏ ఒక్క పుటను గానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

# TELUGU

## PAPER—II

## ( LITERATURE )

| Time Allowed : Three Hours | Maximum Marks : 250 |
|---|---|

### QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

**Please read each of the following instructions carefully before attempting questions**

There are EIGHT questions divided in two Sections.

Candidate has to attempt FIVE questions in all.

Question Nos. **1** and **5** are compulsory and out of the remaining, THREE are to be attempted choosing at least ONE question from each Sections.

The number of marks carried by a question/part is indicated against it.

Answers must be written in TELUGU.

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

## SECTION—A

**1.** ఈ క్రింది పద్యభాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి : 10×5=50

(a) ఈ క్రింది పద్యంలోని రూపకాలంకార వైచిత్ర్యాన్ని విశ్లేషించండి :

వనజ భవప్రభావుడగు వాని వసిష్ఠునవఘ్య కోశము
న్ఘన నిధిలోన నుంచిన యవారిత సత్త్వుడు నిన్ను బొట్టియా
యనిమిషులెల్లవారికి భయం బడుమందు రబ్బియుగ్ర కో
పనునకదిప్పుడేగుమని పాడియె యిప్పని నిన్నుఁ బంపగన్

(b) ఈ క్రింది పద్యంలోని విశేషాంశములను వివరించండి :

యుద్ధము మీది వేడ్కయు మహోగ్ర విరోధుల నడ్కఁజేయుద
ర్పోద్ధతియున్ సుయోధనుని యున్నతి సైపనియేపు రజ్య సం
సిద్ధి నిజాగ్రజన్మునకుఁ జేయు తలంపును గల్గనీ వనం
బద్ధములైన వాక్యములు పల్కుట యొప్పని కీచకాంతకా

(c) ఈ క్రింది పద్యంలోని వ్యంగ్యాన్ని విశ్లేషించండి :

ఆకట మెట్టక యున్నాడను శివరాత్రి
యోరంత ప్రొద్దును నుపవసించి
నోగిరంబు హరించ నొనమిట్టుకొనియున్న
వేగుసంతకుఁ జేసె జాగరంబు
పాత్రావలోక సోపాయంబునకు నైన
వెలనైన దీపంబు వెలగఁ జేసెఁ
జూడ నొల్లక యున్న జూచె నీశ్వరు మోలిఁ
బరులు చేసిన యట్టి భ్రమరపూజఁ
జన్నె విధిమూడియున్నను జంద్రధరుని
నగరి మోసాలఁ బెంద్రోపి నడ్డనడుము
సూక్ష్మదృష్టి విచారించి చూచినవ్వ
డింత కంటెను ధర్మంబు లెన్ని కలవు?

(d) ఈ క్రింది పద్యభాగంలోని ఉచితానుచితాలను వివేచించండి :

మనిమిటి దేశాంతరియై
చనినన్; భవదీయమైన సంతతి నాము
న్మన కయ్యెడు సమయము, ద
క్షినపంబున కెదురు చూచు సతతము నాత్మన్

(e) ఈ క్రింది పద్యాన్ని పౌరాణిక దృష్టితో వివరించండి :

అంబర వీధి నిల్చి త్రిదశాంతకు లెంతయునేచి, రక్తమాం
సంబులు గాధి నందనుని జన్నము పైఁ గురియంగ, సంతలో
సంబర రత్న పంక్తి కలశాంబుధి చంద్రుడు, రామచంద్రుడు
గ్రంబుగఁ ద్రుంచెఁ జండ బలగర్వులఁ దమ్ముడు దాను నొక్కడై

2. (a) మహాభారతంలో లేని ఏయే కల్పనలు దుష్యంత చరిత్రకు వన్నె తెచ్చినవో వర్ణించండి. 20

(b) గుణనిధి కథను ఆధారంగా చేసుకుని కాశీ ఖండము నాటి సామాజిక స్థితిగతులను సమీక్షించండి. 20

(c) మొల్ల రామాయణంలోని పాత్రల చిత్రణంలో వ్యక్తమైన సున్నితత్వాన్ని వివరించండి. 10

3. (a) శ్రీకృష్ణరాయబార ఘట్టంలో ధర్మరాజు వాక్ చాతుర్యాన్ని వివరించండి. 20

(b) శాలీనుడి పాత్రను మనోవైజ్ఞానిక దృష్టితో విశ్లేషించండి. 20

(c) ఆంధ్రనాయక శతకంలోని శ్లేష చమత్కారాలను వివేచించండి. 10

4. (a) దుష్యంతుడి పాత్ర చిత్రణంలోని వైరుధ్యాలను వర్ణించండి. 20

(b) శ్రీకాకుళాంధ్రదేవుని వర్ణనముల ఔచిత్యాన్ని విశ్లేషించండి. 20

(c) కళాపూర్ణోదయంలోని కవితా నిర్మాణ శిల్పాన్ని విశ్లేషించండి. 10

## SECTION—B

5. (a) ఈ క్రింది పద్యంలోని వర్ణనా నైపుణ్యాన్ని వివరించండి : 10

గ్రీష్మవేళా నిరాకృతి మేఘగర్జ
ఘూర్ణిత వైఖరీ నేమి నిస్వనములు
దళిత శైలాగ్ర నిర్ఝరిణీవిధా భిధ
జాత్యశ్వ దివ్య హేషా స్వనములు
కుద్దాల శాతోగ్ర ఖుర విఘట్టిత ధరా
చటులోద్ధత పరాగ సంచయములు
ముక్తశుద్ధాహి సంరావవక్త్రాగ్ర సం
చాలనోద్భూత నిస్వానకములు
మెరుపులురుములై వచ్చి నేమేఘమంద
దాటిపోయె రాముని స్యందనము కదలి

(b) ఈ క్రింది కవితా ఖండికలను నవ కవితా లక్షణాలతో సమన్వయం చేయండి : 10

తిమిరంత తారకా కుసుమముల దాల్చి
కర్కశ శిలయు నవజీవ కళలదేర
మ్రోడు మోక చివురులెత్తి మురుపుమాట
జగమునిండ స్వేచ్ఛాగాన ఝరుల నింతు

క్రౌర్య కౌటిల్య కల్పిత కఠిన దాస్య
శృంఖలములు తమంతనె విదరిపోవ
గగనతలము మార్మ్రోగగ కంఠమెత్తి
జగము నిండ స్వేచ్ఛాగాన ఝరులనింతు

చిత్తమానంద మరీచికల సోల
హృదయమానంద భంగ మాలికల దేల
కనుల వానంద జనితాశ్రు కణములూర
జగము నిండ స్వేచ్ఛాగాన ఝరుల నింతు

యుగయుగంబుల నీశ్వర యోధులగుచు
స్వేచ్ఛకై ప్రాణ సుమములర్పింప వారి
అమల జీవిత ఫలము ధన్యతను గాంచ
జగము నిండ స్వేచ్ఛాగాన ఝరుల నింతు

(c) ఈ క్రింది వాక్యాలను సామాజిక దృష్టితో వ్యాఖ్యానించండి : 10

కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా-
హీనంగా చూడకు దేన్నీ
కవితామయమేనోయ్ అన్నీ!
రొట్టెముక్కా, అరటితొక్కా, బల్లచెక్కా-
నీవేపే చూస్తూ ఉంటాయ్
తమ లోతు కనుక్కోమంటాయ్!
తలుపు గొళ్ళెం, హారతి పళ్ళెం, గుర్రపు కళ్ళెం –
కాదేదీ కవిత కనర్హం
ఔనౌను శిల్ప మనర్ఘం!
ఉండాలోయ్ కవితావేశం
కానీవోయ్ రస నిర్దేశం
దొరకదటోయ్ శోభాలేశం!
కళ్ళంటూ ఉంటే చూసీ,
వాక్కుంటే వ్రాసీ!
ప్రపంచమొక పద్మవ్యూహం
కవిత్వమొక తీరని దాహం

(d) ఈ క్రింది పద్యాన్ని తాత్త్విక దృష్టితో విశ్లేషించండి : 10

పుట్టంగావలె సత్కవీశ్వరుడు నీ పుణ్యాన మా వంశపుం
బుట్టం జీరివి కొంచు సంచిత కళాపూర్ణ ప్రభారాశియై
పుట్టం గూడదు పుట్టినం గలుగ నెప్పున్ నిండు సన్మానముల్
గప్పాయుష్మత నీరతాయుత వితర్క భ్రష్ట దేశంబునన్.

(e) ఈ క్రింది కవితా ఖండికను కాల్పనిక దృష్టితో వివేచించండి : 10

వసువు మింటను లేదేమీ
పసిడియంచుల చేలమేదీ
కర్ణతాటంకమ్ములేవీ
కాంచనాభరణమ్మదేదీ?
ఆమె వెన్నెల యౌనో? వెన్నెల
ఆమెయో? యని కానుపించెను
కాదు; వెన్నెల తరుణి వేషము
కట్టెనో యనగా స్ఫురించెను.

**6.** (a) ఆధునికతను నిర్వచించి, గురజాడ రచించిన మూడు కథానికలకు అన్వయించండి. 20

(b) ఆధునిక కవిత్వంలో 'ఆంధ్ర ప్రశస్తి' స్థానాన్ని అంచనా కట్టండి. 20

(c) 'ప్రతిఘటన చైతన్యధార - జాషువా కవిత్వం' అని నిరూపించండి. 10

**7.** (a) తెలుగు సాహిత్యంలో 'మహాప్రస్థానం' సృష్టించిన ప్రకంపనలను విశ్లేషించండి. 20

(b) 'భావ కవితా ప్రవర్తకుడి'గా కృష్ణశాస్త్రిని సమీక్షించండి. 20

(c) 'కర్పూర వసంతరాయలు' కావ్యంలోని వర్ణనా నైపుణ్యాన్ని విశ్లేషించండి. 10

**8.** (a) శారదలేఖల్లో వ్యక్తమైన సామాజిక పరిణామాలను వివరించండి. 20

(b) ఆత్రేయ ఎన్.జి.వో. నాటకం ఏ ప్రజాశ్రేణి మనస్తత్వ చిత్రీకరణమో చర్చించండి. 20

(c) 'అల్పజీవి' నవలాధారంగా రా.వి. శాస్త్రి రచనా విలక్షణతను వివరించండి. 10

★★★